A అడల్ట్స్ ఓన్లీ!

మన్మథుని విల్లులా సముద్రపు కెరటాలు నురగలు కక్కుతూ ఆవేశంతో పొంగుతూ విరుచుకుపడుతున్నాయి.

ఆ వెన్నెల్లో విరుచుకుపడ్డ కెరటాల కన్నా తెల్లగా మెరిసిపోతూ రాజహంసలా రివ్వున సాగిపోతున్న ఆమెని ఆపడం ఎంతో కష్టమని అర్థమైంది శక్తిధర్‌కి.

అయినా ప్రయత్నం ఆపకుండా తనలో శక్తినంతా కూడదీసుకుని నీళ్లల్లోకి పరుగెడుతున్నాడు.

''ఏవండీ...ఆగండీ!'' అతని కేకలు గాల్లో కలిసిపోతున్నాయి.

ఆ హోరులో విసిరేస్తున్న గాలి ప్రవాహంలో నడుంవరకు నీళ్లల్లో మునిగిన ఆమెని ఆత్మహత్యా ప్రయత్నం నుండి రక్షించడం అసంభవమనిపిస్తోంది.

శరీరం అలసిపోయినా యోధుడిలా ఆమెవైపు దూసుకుపోతున్నాడు.

అంతలోనే ఓ అద్భుతం జరిగింది.

అట్నుంచి వస్తున్న పెద్ద కెరటం ధాటికి ఆమె మునుగుతూ, తేలుతూ ఉక్కిరి బిక్కిరవుతూ అతనివైపు రాసాగింది.

అంతే! చూస్తున్నది కలో, నిజమో అర్థం కాలేదు శక్తిధర్‌కి.

ఆటగాడు ఒడుపుగా బంతిని పట్టుకున్నట్లు అత్యంత వేగంతో తనవైపు వస్తున్న ఆమెని అతి లాఘవంగా బలంగా గుండెకదుముకున్నాడు.


ఆ వెన్నెల్లో, పూర్తిగా తడిసిన బట్టలతో సముద్రపు ఒడ్డున అతని ఒడిలో స్పృహ తప్పిన ఆమె కొన్ని క్షణాల తరువాత తలెత్తింది.

''నన్ను చావనివ్వండి. ఇష్టంలేని పెళ్లి చేసుకుని అనుక్షణం చనిపోయేకన్నా ఒక్కసారి చచ్చిపోతేనే మంచిది.''

అతనిలో టెన్షన్ తగ్గింది. ఆత్మహత్యలు ఈ కాలంలో ఎందుకు జరుగుతున్నాయో తెలుసుగానీ ఈ చిన్న కారణానికి ఇంత మంచి రూప లావణ్యాలున్న అమ్మాయి చనిపోవడమేమిటి? ఆశ్చర్యపోయాడతడు.

ఆ చీకట్లో తడిసిన శరీర భాగాలు మెత్తగా, సున్నితంగా ఒంటికి తగులుతుంటే అతనిలో రక్తం సముద్రంకన్నా వేగంగా ఉప్పొంగుతోంది.

పేరుపొందిన మేకప్‌మెన్‌గా, చిత్రకారుడిగా ఎందరో అమ్మాయిలకు దగ్గరయ్యాడు. ఎందరెందరికో మేకప్ చేసాడు.



# సముద్రం సాక్షిగా...

వి.రమ

కానీ ఏ రంగులు అద్దకుండా సహజమైన ఆమె అందాలు కోనసీమ పరిసరాలను జ్ఞాపకం తెస్తుంటే రెప్పవాల్చడం మర్చిపోయాడు.

ఎంత వెలుగును కుమ్మరించినా వెన్నెల ఆమెముందు దిగదుడుపేననిపిస్తోంది. పదహారు కళల చంద్రుడు ఆమెముందు వెలవెలపోతూ మబ్బులచాటుకి వెళ్లిపోతున్నాడు.

ఆమె ఇంకా ఏదో అనబోతుంటే చూపుడువేలితో ఆమె పెదాలు మూసి అన్నాడు.

''నా ఇంటికి తీసుకువెళతాను. తరువాత మీ ఇష్టం!''

ఆమె గువ్వలా అతని భుజంమీద వాలింది.

★★★

ఆ ఇంటినిండా పెయింటింగులు, కుంచెలు, రంగులు, గోడలకి రవివర్మ చిత్రాలే కాకుండా ఇంకా ఎంతోమంది చిత్రకారుల చిత్రాలతో ఇల్లంతా నిండిపోవడం చూసి అతని వృత్తి ఏమిటో అర్థమైంది సంఘమిత్రకి.

తడిసిన బట్టలతో అలవోకగా నిల్చున్న ఆమెకి టవల్ అందిస్తూ అన్నాడతను-

''ఏ ఆర్టిస్టుకైనా ప్రశాంతమైన మనసు ముఖ్యం. అందుకే బైనాక్యులర్స్ పట్టుకుని డాబామీద నిల్చున్నాను. దూరంగా సముద్రంలోకి వెళ్లిపోతూ మీరు కనిపించారు. మిమ్మల్ని రక్షించాలనే ప్రయత్నంలో ఎంత వేగంగా మీ దగ్గరికి వచ్చానో చెప్పలేను. ఇప్పుడనిపిస్తుంది ప్రయత్నం వల్ల మానవుడెన్నో సాధించగలడని. ఏమంటారు?''

టవల్‌తో తల తుడుచుకుంటున్న ఆమె వదనం పొద్దుతిరుగుడు పువ్వులా విప్పారింది.

తడిసిన బట్టలలో ఆమెనలా చూస్తుంటే తపోభంగం అయిన రుషులందరూ మరి అరణ్యాలవైపు చూడరనిపించింది శక్తిధర్‌కి.

ఆ మైకంలోంచి తేరుకుంటూ అన్నాడతను.

''నా బట్టలున్నాయి వేసుకోండి. తడి బట్టలతో ఎంతసేపుంటారు?''

ఒక్కసారిగా ఆమె బుగ్గలు కెంపులయ్యాయి.

పాలు గులాబీ రెక్కలు రంగరించినట్లు సున్నితంగా ఉండే ఆ బుగ్గలు రంగు అద్భుతంగా కనిపిస్తుంటే ఉద్రేకం ఆపుకోవడం కష్టమవుతోందతనికి.

''నాకు సిగ్గండి బాబూ. మా ఇంట్లో లంగా ఓణీలు, చీరలు తప్ప ఇంకేం వేసుకోను. నైటీలు, పంజాబీ డ్రెస్‌లే వేసుకోను. ఇంక మగవాళ్ల డ్రెస్ వేసుకుంటే ఒళ్లంతా చచ్చిపోతుంది. ఫ్యాన్ గాలికి చీర ఆరిపోతుంది. ఫర్వాలేదు.''

క్షణకాలం నివ్వెరపోయాడతను. ఏదో అనుమానం వచ్చి అడిగాడు.

''ఏ ఊరు మీది?''

''పాలపలస.''

'అందుకే అమ్మాయి పాలపొంగులా మిసమిసలాడుతోంది' గొణిగాడతను.

ఇంకా ఆ అమ్మాయి తడి బట్టలతో తనని ఊరిస్తుంటే ఉద్వేగం, ఆవేశం ఆపుకోవడం తనవల్ల కాదనుకుని పక్కకి తిరిగి టీవీ ఆన్ చేసాడు.

ఛానల్ విలో పాటలు హృదయాల్లో సంచలనం రేపుతున్నాయి.

సంఘమిత్ర కంగారుగా, సిగ్గుగా అంది ''టీవీ కట్టేయండి. నాకు మరింత సిగ్గు ముంచుకొస్తుంది.''

ఎందరో అమ్మాయిలకు, సినీతారలకు, మోడల్స్‌కు మేకప్ చేసిన శక్తిధర్‌కి కొత్తగా ఆ మాట వింటున్నట్లు స్తంభించిపోయాడు.

తనముందు అర్ధనగ్నంగా నిల్చుని మేకప్ చేయించుకున్నవాళ్ళల్లో ఏ కోశానా సిగ్గు, భయం ఉండేదికాదు. కానీ ఈ పరిస్థితి, ఈ అమ్మాయి తనతో విచిత్రమైన అనుభూతి కలిగిస్తుంటే మనసు నిలవడంలేదు.

ఆమె అక్కడ్నుంచి లేచి పారిజాతం చెట్టు దగ్గర నిలబడి బట్టలు పిండుకుంటోంది.

పుష్యమి నక్షత్రం పుష్యరాగంలా మెరుస్తున్నట్లు ఆమె బొడ్డు వెన్నెల్లో వెలుగులు విరజిమ్ముతుంటే ఆ చుట్టూ ప్రదేశం పాల మీగడలా పలుచగా తెల్లగా వెన్నెలని మించి మెరుస్తోంది.

అరటి బోదెల్లా కాళ్ళు, విరిసిన కలువరేకుల్లా పాదాలు సొగసులు తీరి ఉన్నాయి.

నదీపాయల్లా జుత్తు గాలికెగురుతుంటే కాంచనగంగ శిఖరమంత ఎత్తుకెదిగిన ముక్కు ముల్లోకాల మగాళ్ళ మతులు పోగొట్టేట్టుంది.

పెదాలు మధురామృతం పంచిపెట్టే మంకెన పువ్వుల్లా మెరుస్తుంటే మెడభాగం శంఖం కన్నా గొప్పగా వుంది.



## టైట్ అండర్ వేర్స్...యమడేంజర్

ఫ్యాషన్ మారుతున్న కొద్దీ అండర్ గార్మెంట్స్ కూడా మారుతున్నాయి. ఈ అండర్ గార్మెంట్స్ కారణంగా వంధ్యత్వం కలుగుతుందని తెల్సుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. వంధ్యత్వం లేదా ఇన్‌ఫెర్టిలిటీ అంటే తరచూ సెక్స్‌లో పాల్గొంటున్నా కూడా గర్భం రాకపోవటం. స్త్రీకి గర్భం రాలేదంటే సమాజం దృష్టిలో తప్పంతా ఆమెదే. 'ఆమె పరిపూర్ణమైన స్త్రీ కాదు. మాతృత్వానికి అర్హతలేని స్త్రీ జీవితం వ్యర్థం' ఇదీ సమాజపు ఆలోచనా విధానం. అయితే స్త్రీకి గర్భం రాకపోవటానికి కేవలం స్త్రీయే కారణం కాదు, పురుషుడు కూడా కారణమే.

స్టాటిస్టిక్స్ ప్రకారం నలభై శాతం పురుషుల కారణంగా, మరో నలభై శాతం స్త్రీల కారణంగా ఇన్‌ఫెర్టిలిటీ ఏర్పడుతుంటే మరో ఇరవై శాతం వంధ్యత్వానికి ఇద్దరూ కారకులు. ఐదు శాతం వంధ్యత్వ కారణాలు మాత్రం ఇంతవరకూ అంతుబట్టలేదు.

పురుషులు చాలా టైట్‌గా వుండే లంగోటాలు, అండర్‌వేర్స ధరించటం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. నార్మల్‌కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలో స్పెర్మ్‌లో జీవకణాలు చచ్చిపోతాయి. ఆ కారణంగా వంధ్యత్వం ఏర్పడుతుందంటున్నారు పరిశోధకులు. వేడినీటి టబ్బుల్లో స్నానాలు చేయటం, బిగుతైన అండర్ వేర్లు ధరించటం కారణంగా పురుషుల వీర్యంలోని జీవకణాలు చచ్చిపోయి వంధ్యత్వానికి దారి తీస్తుంది. పాతిక మంది పురుషుల్లో ఒకరికి వంధ్యత్వ లక్షణాలు కన్పిస్తున్న నేటి కాలంలో ఆహార విహారాదుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

-ఆదెళ్ల

ఆ హృదయ సంపద అమోఘం. సన్నటి నడుం నాజూగ్గా నదీపాయలా వొంపు తిరిగితే ఆ సన్నటి మడత పసిమిఛాయలో వడ్డాణంలా వుంది.

మిస్ ఇండియాలకు, మిస్ యూనివర్సులకు మేకప్ చేసినా వాళ్లల్లో అందాలేవీ అతడ్ని కదిలించలేదు. అసలు ఏదైనా అందం ఉందేమోనని కళ్లు ఆకాశమంత చేసుకుని వెదికినా లేశమాత్రమైనా అందం కనిపించలేదు.

కాళ్లు కర్రల్లా పొడుగ్గా ఉండడం తప్పితే వాళ్లల్లో ఇంకే అర్హత వుండేదికాదు. సినీ తారలైతే మరీ ఘోరం.

మొహాలు ఫర్వాలేదనిపిస్తే ఆకారం బాగుండదు. సిలికాన్ అందాలు తెరమీద వెలవెలపోతుంటే ఎబ్బెట్టుగా అనిపించేది. ఆ నల్లటి శరీరాలకి ఎంతలా రోజ్ పౌడర్ అద్దినా టైమ్ సరిపోయేదికాదు.

ఎవరిలోనూ సజీవత్వం, కళాత్మకత కనిపించేవికావు.

పేరు పొందిన మేకప్‌మేన్‌గా, చిత్రకారుడిగా అందమైన రూపాన్ని చూసానన్న అనుభూతి ఏనాడూ కలుగలేదు.

ఎప్పుడూ ఏదో అసంతృప్తి, దేనికోసమో అన్వేషణ, తపన పడే హృదయానికి ఎప్పుడో ఒకప్పుడు తాను కోరుకున్నది సాక్షాత్కరిస్తుందనిపిస్తోంది.

ఈ జీవితం ఇంతవరకూ చూడని, కల్లో కూడా ఊహించని ఆమె అద్భుతమైన రూపం తడిసీ తడియని దుస్తుల్లో కనిపిస్తుంటే ఇంక ఆగలేక కుంచె అందుకున్నాడు.

ఆవేశమో, ఆనందమో, పట్టపగ్గాల్లేని పోరాటమో తెలీదు...కుంచె మెరుపులా కదులుతోంది.

అతని కళ్లముందు జలకన్యలా ఆమె విశ్వరూపం కదలాడుతుంటే చిత్రాన్ని పూర్తిచేశాడతను.

ఓ చిత్రకారుడు మనసా వాచా తాను గీస్తున్న బొమ్మకి అంకితమైతే ఆ బొమ్మకి పరిపూర్ణత తప్పక సిద్ధిస్తుంది.

అప్పుడే అక్కడికి వచ్చిన సంఘమిత్ర ఆ చిత్రాన్ని కళ్ళు వెడల్పు చేసుకుని చూడసాగింది.

ఆమె వదనం పౌర్ణమినాటి చంద్రుడిలా వెలిగిపోయింది. హృదయంలోంచి ఉబుకుతున్న ఆనందాన్ని, ఉద్వేగాన్ని ఆపుకోలేక తన్మయత్వంలో అతడ్ని చుట్టేస్తూ అందామె.

''మీరు ఏదో మామూలు ఆర్టిస్టు అనుకున్నాగాని ఇలా చేయి తిరిగిన ఆర్టిస్టు అనుకోలేదు. నన్ను ఎంత బాగా చిత్రించారో?''

ఇంతవరకూ ఆమె రూపం తనలో సంచలనం కలిగిస్తే ఇప్పుడామె స్పర్శ అణువణువునా వింత వింత అనుభూతులు కలిగిస్తోంది.

కళ్ళు అర్థాలు వెతుకుతున్నాయి.

నదీతీరాల్లో పెదవులు తడుస్తూ తడారుతున్నాయి.

రసాన్వేషణ కోసం విసిగి వేసారిన చిత్రకారుడు హఠాత్తుగా రససిద్ధి పొందినట్లు ఆమెని అల్లుకున్నాడతను.

ప్రకృతి రస హృదయాలకు మంచి ఇన్‌స్పిరేషన్. ఆ ప్రకృతి అందాలు నూటికి నూరుపాళ్ళు పుణికి పుచ్చుకున్న ఆ స్త్రీ అందం అతడ్ని పిచ్చివాణ్ని చేస్తోంది.

అంతరంగాల్లో తాదాత్మ్యం అలుముకుంటోంది. అద్భుతమైన ప్రశాంతత మనసుల్లో నిండుకుంది.

''నేను చేయి తిరిగిన చిత్రకారుణ్ణి మాత్రమేకాదు, ప్రసిద్ధ సినీ తారలకు, మోడల్స్‌కు మేకప్ కూడా చేస్తాను. మిమ్మల్ని సినీతారగానో, మోడల్‌గానో చేద్దామనుకున్నాను. అంత అద్భుతమైన అందం మీకుంది. ఆ ఫీల్డులో ప్రవేశిస్తే మీకూ నాకూ కనకవర్షమే'' అన్నాడతను.

ఒళ్లంతా చీర చుట్టుకున్న సంఘమిత్ర చివాల్న అతనివైపు చూసింది.

ఆ కళ్లల్లో ఎర్రజీరలు ఉన్నాయి.

అంతవరకూ సున్నితంగా కనిపించిన సంఘమిత్ర క్రమంగా అరుణిమ దాలుస్తుంటే అతడాశ్చర్యపోయాడు.

''మీరు నన్ను రక్షిస్తే జీవితాంతం నా చేయి అందుకుంటారనుకున్నానుగానీ అందరి చేతుల్లో ఉంచి ఆనందం పొందుతారనుకోలేదు.''

కొరడాతో ఛెళ్ళుఛెళ్ళున కొట్టినట్టయింది శక్తిధర్‌కి.

ఎదురుగా కనిపించే సముద్రంకన్నా హృదయం కల్లోలభరితంగా మారింది.

ఇంతవరకూ ఆమె రూపలావణ్యాలు మాత్రమే చూసాడు. ఇప్పుడామె మనసుని చూస్తున్నాడు.

అప్రయత్నంగా అతని దృష్టి తను గీసిన చిత్రం మీద పడింది.

అతని కళ్లల్లో ఆ చిత్రం ఎంతో అద్భుతంగా కనిపించసాగింది.

ఆ చిత్రంలో అమ్మాయి జీవితాంతం తోడుగా ఉంటానంటే వద్దనే మగాడు మగాడే కాదు.

స్వచ్ఛమైన మనసు, అందం వున్న అమ్మాయి సాన్నిధ్యంలో జీవితమే వసంత విభావరి. ఇంక ఫ్రస్ట్రేషన్‌కి, సంఘర్షణకి తావెక్కడ?

మళ్లీ సంఘమిత్ర ఉక్రోషంగా అంది ''నా బొమ్మ బాగా వేసారుకానీ ఎవరికీ దీన్ని చూపించకండి.''

''అంటే?'' అతడు నిశ్చేష్టుడయ్యాడు.

''మీ వరుస మరీ బాగుంది. నా బొమ్మలు అంగట్లో అమ్ముతారా? దీనికన్నా ఆత్మహత్య నయం. మీరు నన్ను బజారుకీడిస్తే మళ్లీ ఆ సముద్రంలోకే వెళ్లిపోతాను. ఆ సముద్రం సాక్షిగా చెబుతున్నాను. ఆడది తన సర్వస్వాన్ని మగాడికి అంకితం చేసిందంటే అతడినుండి అంతకు రెట్టింపు ప్రేమను ఆశిస్తోందన్నమాట. మీలో ప్రేమ వుంటే నన్ను అంగట్లో నిలుచోబెట్టరు. అర్ధాంగిగా మీ గుండెల్లోనే దాచుకుంటారు.''

ఆమెని మెల్లగా అర్థం చేసుకున్నాడతను.

పల్లెటూరమ్మాయికి అభం శుభం తెలీదనుకున్నాడు. కానీ పచ్చని పైరులతో స్వచ్ఛంగా కనిపించే ఆ ఊళ్ళల్లాగే వాళ్ల మనసులు కూడా ఎంత స్వచ్ఛమైనవో!

పవిత్రమైన భావాలు, ఆశయాలుగల స్త్రీ అయితే తను మాత్రమే భర్తకి అంకితమవ్వాలని, అతని మనసునిండా ఉండాలని కోరుకుంటుంది.

సంఘమిత్ర లాంటి పవిత్రమైన భావాలున్న స్త్రీ భార్యగా రావడం ఎంత అదృష్టం.

మగాడికి కావలసినది మనసు నిండిన ఇల్లాలు. శాశ్వతమైన అనుబంధాలను డబ్బుతోను, బిజినెస్‌తోను ముడిపెట్టడం ఎందుకు?

ఆమెని దగ్గరగా తీసుకుని ముంగురులు సవరిస్తూ అన్నాడతను.

''ఏనాడూ నీ బొమ్మనుగానీ, నిన్నుగానీ బజార్న పెట్టను. నీ రూపాన్ని స్మరించుకుని ఉన్నతమైన చిత్రకారుడిలా ఎన్నో ప్రకృతి దృశ్యాలు చిత్రీకరిస్తాను. ఆ సముద్రం సాక్షిగా చెబుతున్నాను. నిజమైన అందం అంటే ఏమిటో నిన్ను చూసాక తెలిసింది. ఎలాంటి మోడల్‌నైనా అజంతా సుందరిలా మలచగలననే ఆత్మవిశ్వాసం ఏర్పడింది. ఈ విశ్వాసం వెనుక, విజయం వెనుక ఎప్పుడూ నువ్వే వుంటావు!''

ఆ వెన్నెల్లో గుట్టలుగా రాలుతున్న పారిజాతం పువ్వుల్లా ఆమె నవ్వు మనోహరంగా ఉందిప్పుడు.

